

రైల్వే మంత్రిని కలిసిన ఎంపీ రవిచంద్ర



ఢిల్లీలో కేంద్ర మంత్రికి వినతిపత్రమిస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

మహబూబాబాద్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : బీఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ నాయకులు వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్‌తో కలిసి ఢిల్లీలో సోమవారం కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫోన్ ద్వారా మానుకోట విలేకరులతో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడారు. తెలంగాణలోని రైల్వే ప్రధాన కూడలి అయినా కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఉద్యమ కాలం నుంచి కాజీపేటలో కోచ్‌ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు కర్మాగారం, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం నెలకొల్పాలంటూ కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. పలుమార్లు కేసీఆర్ ప్రధాని నరేంద్రమోదీ, సంబంధిత కేంద్ర మంత్రులను కలిసి వినతిపత్రాలను సమర్పించడం, లేఖలు రాశారని చెప్పారు. కాజీపేటలో త్వరితగతిన కోచ్‌ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి అందులో 60 శాతం మంది స్థానికులకు ఉద్యోగావకాశం కల్పించాలని కోరారు. చిరువ్యాపారులకు ప్రత్యేక జోన్‌లు కేటాయించాలని, ప్రయాణికుల సౌకర్యార్థం ఆటోస్టాండ్‌ను రైల్వే స్టేషన్‌కు సమీపాన ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం కేంద్ర రైల్వేశాఖ మంత్రిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నర్సింగరావు, రమేష్, శంకర్, అఫ్జల్, దశరథ్, అశోక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నిట్‌లో కొత్త కోర్సు

- 5జి-వైర్‌లెస్ కమ్యూనికేషన్ టెక్నాలజీ కోర్సుకు శ్రీకారం
- అధ్యయనానికి 36 మంది పేర్లు నమోదు

6

టీచర్ల ఓ వాట్సాప్ గ్రూపులో ఓ ఉపాధ్యాయుడు పెట్టిన పోస్టు

బేరాల బదిలీలు!



■ పరస్పర బదిలీల్లో కొందరు ఉపాధ్యాయుల బేరసారాలు

"నేను.. ఫలానా జిల్లాలోని పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాను. నేను ఈ జిల్లాకు మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్ చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. అక్కడ పనిచేసే వారు ఎవరైనా ఉంటే నన్ను సంప్రదించండి..' అంటూ కొందరు ఉపాధ్యాయులు పెడుతున్న వాట్సాప్ పోస్టులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. జీవో 317 తో నష్టపోయిన ఉపాధ్యాయుల పరస్పర బదిలీలకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అనుమతినివ్వడంతో ఆశావహుల్లో ఆనందం నెలకొంది. టీచర్లలో బేరసారాలు జోరుగా సాగుతున్నాయి. తమకు నచ్చిన ప్రదేశం నుంచి ఎవరైనా మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్‌కు అంగీకారం తెలిపితే తగిన 'నజరానా' అందిస్తామని కొందరు ఉపాధ్యాయులు రాయబారాలు సాగిస్తుండడం ఆసక్తి కలిగిస్తోంది. ఇందుకు డీఈవో కార్యాలయాలనే అడ్డాగా ఏర్పరచుకుని మరీ.. మాటామంతీ సాగిస్తున్నారు. పనిలో పనిగా.. కొందరు ఉపాధ్యాయ సంఘాల నేతలు దళారుల అవతారం ఎత్తుతున్నారు. ఇద్దరి మధ్య సయోధ్య కుదుర్చి కమీషన్ ఎంచక్కా జేబులో వేసుకుంటున్నారు. మొత్తంగా ఈ పరస్పర బదిలీల 'వేలం పాట' రూ.కోట్లలో చేరుకోవడం ఉపాధ్యాయవర్గాల్లో కోడై కూస్తోంది.

- జీవో 317 బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా
- పరస్పర బదిలీలకు ఉపాధ్యాయుల కుతూహలం
- నచ్చిన చోటకు పోస్టు కోసం లక్షల్లో బేరసారాలు
- ఉపాధ్యాయుల వాట్సాప్ గ్రూపుల్లో వివరాలతో పోస్టులు
- డీఈవో కార్యాలయాలే అడ్డాగా చర్చలు
- కొందరు ఉపాధ్యాయులే ఏజెంట్ల అవతారం
- కమీషన్ మాటున పెట్టుబడి పెట్టి మరీ సయోధ్య
- రూ.కోట్లలో పలుకుతున్న మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్లు
- హనుమకొండ, వరంగల్ జిల్లాలకే ఎక్కువ ఆసక్తి

వరంగల్ ఎడ్యుకేషన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జీవో నెంబరు 317తో నష్టపోయిన ఉపాధ్యాయుల బదిలీలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో పరస్పర బదిలీల కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయుల మధ్య బేరాలు కుదురుతున్నాయి. జీవో 317లో స్థానికతను కాకుండా సీనియారిటీ పరిగణనలోకి తీసుకొని జిల్లాలు కేటాయించడంతో అప్పుడు సీనియర్లు తాము కోరుకున్న, సొంత జిల్లాల్లో కొనసాగుతుండగా, జూనియర్ ఉపాధ్యాయులు మాత్రం ఇతర జిల్లాలు, మారుమూల ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీచేసిన జీవోలు 243 (స్పౌజ్), 244 (మెడికల్), 245 (పరస్పర) బదిలీలకు ఈనెల 30 వరకు దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశాన్ని కల్పించింది. దీంతో మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్ల కోసం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు బేరాలు కుదుర్చుకుంటున్నట్లు వివిధ ఉపాధ్యాయ సంఘాల వాట్సాప్ గ్రూపుల్లో వస్తున్న మెసేజ్‌లను బట్టి తెలుస్తోంది. 2022లో నిర్వహించిన పరస్పర బదిలీల్లో రాష్ట్ర వ్యాప్తంగా వందల కోట్ల రూపాయలు చేతులు మారిన సంగతి విదితమే. ప్రస్తుతం అదే స్థాయిలో వందల కోట్ల రూపాయలు చేతులు మారనున్నట్లు తెలుస్తోంది. కాగా, వరంగల్, హనుమకొండ డీఈవో కార్యాలయాలు

మిగతా 7వ పేజీలో...

వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ ఉపాధ్యాయ సంఘాల గ్రూపుల్లో పరస్పర బదిలీల కోసం ప్రయత్నిస్తున్న ఆశావహులు, వారి వివరాలను పోస్టు చేస్తున్నారు. వారు ఎక్కడ నుంచి ఎక్కడకు వెళ్లాలో, అందుకు అనుగుణంగా ఉన్న వారి వివరాలను తెలుసుకుంటూ వారికి నేరుగా ఫోన్లు చేస్తూ బేరాలు కుదుర్చుకుంటున్నారు. మరికొందరైతే తాము ఏ జిల్లాలకైనా వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని, తమకే నేరుగా ఫోన్ చేసి లేదా కలిసి మాట్లాడుకోవాలని వాట్సాప్ గ్రూపుల్లోనే పోస్టులు పెడుతున్నట్లు తెలుస్తోంది.

రిటైర్మెంట్‌కు దగ్గర ఉన్నవారిలో ఆసక్తి

ప్రభుత్వం 317లో నష్టపోయిన వారి కోసం బదిలీలకు రంగం సిద్ధం చేయడంతో ఉద్యోగ విరమణకు దగ్గరగా ఉన్నవారు ఆసక్తిగా పరస్పర బదిలీలకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోం ది. మరో యేడాది, రెండేళ్లలో ఉద్యోగ విరమణ పొందనున్న కొంతమంది ఉపాధ్యాయులు వాట్సాప్ గ్రూపుల్లో వస్తున్న పోస్టులను చూస్తూ మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్లకు ఇష్టపడుతు న్న ఉపాధ్యాయులకు నేరుగా ఫోన్లు చేస్తూ ఒక మాట అనుకుంటే దరఖాస్తులు చేసుకుందామంటూ మాట్లాడుతు న్నట్లు సమాచారం.

ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే అన్ని సౌకర్యాలు కల్పించాలి



అమరవీరుల స్తూపం వద్ద నివాళ్లర్పిస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే అన్ని సౌకర్యాలు సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగులకు కల్పించాలని నాయకులు ఖాదర్, వీరన్నలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపట్టిన రిలేదీక్షలు సోమవారం నాటికి 4వ రోజుకు చేరుకున్నారు. దీక్ష శిబిరం నుంచి అమరవీరుల స్తూపం వద్దకు వెళ్లి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 18 ఏళ్లుగా చాలీ చాలని వేతనాలతో విద్యాశాఖలో విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రతి పథకాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్తున్నారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సూచించిందని, దానిని అమలు చేయాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో రవీందర్‌రెడ్డికి ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించే వరకు రిలే దీక్షల కొనసాగిస్తామని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాబులాల్, గణేష్, నవీన్, ఉదయ్, భీమా, రవీందర్, లింగమూర్తి, ప్రభాకర్, వీరేందర్, ప్రభావతి, విజయలక్ష్మీ, మానస, అరుణ, ఉప్పలయ్య, శోభన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫార్మసీ విద్య సద్వినియోగం చేసుకోవాలి



ప్రొఫెసర్ సిద్ది వీరేశంను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఫార్మసీ విద్యను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానంలో నిలవాలని కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ సిద్ది వీరేశం అన్నారు. మహబూబాబాద్‌లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల ఫార్మసీ మహిళా కళాశాలలో సోమవారం విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్. వీరేశం మాట్లాడుతూ వైద్యరంగానికి ఫార్మసీ విద్య ఎంతో విలువైనదని, ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫార్మసీ విభాగం ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. కళాశాలలో సీటు సాధించిన ప్రతి విద్యార్థినీ జీవితంలో స్థిరపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ప్రొఫెసర్ వీరేశంను శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ స్వప్నరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా -కోఆర్డినేటర్ జాక్వలైన్, ఉపాధ్యాయులు, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కేసముద్రం మార్కెట్‌కు 12వేల బస్తాల ధాన్యం రాక

కేసముద్రం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు రెండు రోజుల సెలవు అనంతరం రికార్డుస్థాయిలో 12వేల బస్తాల ధాన్యం విక్రయానికి వచ్చాయి. 291మంది రైతులు 12,577 బస్తాల్లో 8,175 క్వింటాళ్ల ధాన్యం తీసుకువచ్చారు. ఇందులో జైశ్రీరాం రకం ధాన్యం 49మంది రైతులు 2199 బస్తాలు, ఆర్ఎన్ఆర్ రకం 37మంది రైతులు 1577 బస్తాలు, హెచ్ఎంటీ రకం ధాన్యం 205మంది రైతులు 8801 బస్తాలు విక్రయానికి మార్కెట్‌కు తీసుకువచ్చారు. ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఈ-నామ్) విధానంలోని 'ఈ-వేలం'లో జైశ్రీరాం రకం ధాన్యం క్వింటాకు గరిష్ఠంగా రూ.2901, కనిష్ఠంగా రూ.2389, సగటున రూ.2819, ఆర్ఎన్ఆర్ రూ.2659, రూ.2319, రూ.2559, హెచ్ఎంటీ రకం గరిష్ఠంగా రూ.2581, కనిష్ఠంగా రూ.2300, సగటున రూ.2551 ధరలతో వ్యాపారులు ఖరీదులు చేశారు. మార్కెట్లో గత 15 రోజుల నుంచి ధాన్యం సగటు ధరల్లో పెద్దగా హెచ్చుతగ్గులు లేకుండా నిలకడగా ఉండడం గమనార్హం.



పెద్ద వంగర రోడ్డు మార్గంలో ఉన్న కోతులు

కోతులతో భయం.. భయం..

- ఇళ్లలో వస్తువులు.. చేలల్లో పంటలు ధ్వంసం
- కొండెంగ, కుక్కలతో పంటల రక్షణకు చర్యలు
- నియంత్రణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

మహబూబాబాద్ టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కోతి అనే పదం వింటేనే ప్రజల్లో వణుకు పుడుతోంది. కోతులను చూస్తే చాలు ప్రజల గుండెల్లో భయాందోళన కలుగుతోంది. ఒకప్పుడు పల్లెల్లో కుక్కలంటే (గ్రామ సింహాలు) భయంతో వణికి పోయే వారు .. ఇప్పుడు ఆ భయం కాస్త తగ్గినప్పటికి కొత్త భయం మొదలైంది. ఇది ఏ ఒక్క గ్రామమో.. లేక తండా సమస్యనో కాదు.. యావత్ జిల్లాలో ఎక్కడా చూసిన కోతుల భయంతో ప్రజలు వణికి పోతున్నారు. దారి వెంట చేతిలో సంచి పట్టుకుని నడిస్తే పాపం..వారి వెంట పడి మరి

ఉదయం వేళల్లో పిల్లలు బడికి పోవాలంటే కష్టం..

పోవాలంటే వణికిపోతున్నారు. ఎంతో మంది పిల్లలను గాయపరిచిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. చివరికి పట్టణాల్లోని రైల్వే స్టేషన్‌లలో ప్రయాణికులను సైతం వదలడం లేదు. ఇక పల్లెల్లో అన్నదాతలు ఆరుకాలం కష్ట పడి సాగు చేసుకున్న పంటలు దక్కడం లేదు. ఊరికి దగ్గరలో ఉంటే అన్నదాతలు వ్యవసాయాన్ని వదిలేస్తున్నారు. కాస్త ఊరికి దూరంగా ఉంటే ఆ భూమిలో పంటలు సాగు చేసినప్పటికి కోతుల భయంతో కుక్కలను, కొండెంగలను పెంచుకుంటునే పండ చేతి కందుతుంది.

వనం నుంచి జనంలోకి కోతులు ..

రోజుకు రోజుకు చెట్లు నరకడంతో.. అడవులు అంతరించి పోయి వనంలో ఉండాల్సిన కోతులు గ్రామాల బాట పట్టాయి. గతంలో కోతులు ఎక్కడో ఒక చోట ఒక్కటి.. రెండు కన్పించేవి... అవి కూడ భయంతో మళ్లీ అడవి బాట పట్టేవి...

మిగతా 8వ పేజీలో...



గార్ల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ధాన్యం రాశులపై ఉన్న కోతులు



కోతులకే సమయం ఎక్కువ కేటాయించాల్సి వస్తోంది.

సంకెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, రైతు, కేసముద్రం విలేజి

వ్యవసాయం చేయడంలో కోతుల నుంచి పంటలను రక్షించుకునేందుకు రైతులు అధికంగా శ్రమించాల్సి వస్తోంది. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు పూటలా ఎవరో ఒకరు పంట చేల వద్ద కాపలా ఉండాల్సివస్తోంది. వడిశెలు, కర్రలు, రాళ్లతోపాటు కాపలా కాసేందుకు కుక్కలను వెంట పెట్టుకొని పంటచేల వద్దకు వెళుతున్నాం. కోతుల నుంచి పంటను రక్షించేందుకు పంట చుట్టూ వలను ఏర్పాటు చేసుకుంటున్నాం.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న మహబూబాబాద్ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

గ్రీవెన్స్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

మహబూబాబాద్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వసతి గృహాలు, అభివృద్ధి పనులపై మండల ప్రత్యేకాధికారులు నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ నివేదికలు సమర్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో సూచించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్‌సెల్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి 136 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. షెడ్యూల్‌ప్రకారం అధికారులు తనిఖీలు చేపడుతూ అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని చెప్పారు. గ్రీవెన్స్‌కు వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మచారి, జిల్లాఅధికారులు బీమ్లా నాయక్, పురుషోత్తం, హరిప్రసాద్, నర్సింహా స్వామి, మధుసూదన్‌రాజు, విజయనిర్మల, విజయ, మరియన్న, సుబ్బారావు, కిరణ్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి



భిక్షం (ఫైల్)

పెద్దవంగర, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్దవంగర మండలంలోని కొరిపెల్లిలో చోటు చేసుకుంది. సోమవారం రాత్రి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొరిపెల్లి గ్రామానికి చెందిన బినబోయిన భిక్షం (45) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొద్ది రోజులుగా భిక్షం ఇంటి నిర్మాణ పనులు చేపిస్తున్నారు. ఆ ఇంటిలో భిక్షం సోమవారం రాత్రి విద్యుత్ లైట్‌ను ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య భాగ్యమ్మ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఘటనా స్థలాన్ని ఎస్సై క్రాంతికిరణ్ పరిశీలించారు. కాగా, మృతికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బస్టాండ్‌లో బంగారం చోరీ

తొర్రూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : తొర్రూరు ఆర్టీసీ బస్టాండ్‌లో బంగారం చోరీ జరిగిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన ఎర్ర యాకలక్ష్మి తన కుమారుడిని చూసేందుకు వరంగల్ వెళ్లి తిరిగి తొర్రూరు బస్టాండ్ నుంచి కొడకండ్ల వెళ్లేందుకు బస్సు ఎక్కుతున్న క్రమంలో ఆమె బ్యాగులో ఉన్న 7 తులాల బంగారాన్ని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. బస్సు ఎక్కిన తర్వాత చూసుకున్న యాకలక్ష్మి బోరున విలపించింది. స్థానికుల సాయంతో పోలీసులకు సమాచారం అందించారు.

యాకలక్ష్మి భర్త శివయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించి త్వరలో నిందితులను పట్టుకుంటామని తెలిపారు.

వరంగల్ నిట్‌లో కొత్త కోర్సు

5జి వైర్‌లెస్ కమ్యూనికేషన్ టెక్నాలజీ కోర్సుకు శ్రీకారం

హనుమకొండ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ నిట్‌లో సోమవారం కొత్త కోర్సును ప్రారంభించారు. ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో 5జి-వైర్‌లెస్ కమ్యూనికేషన్ టెక్నాలజీపై ఈ జియాన్ కోర్సును యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ఎడిన్‌బర్గ్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ థర్మ్ రత్నరాజా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కోర్సుకు వరంగల్ నిట్ ఈసీఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కల్పనా నాయుడు సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. దేశ వ్యాప్తంగా 36 మంది ఈ కోర్సును అధ్యయనం చేసేందుకు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వరంగల్ నిట్ ఇంచార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ ఏ వేణు ప్రసాద్, జియాన్ లోకల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్ శ్రీనివాసరావు, ఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎల్ ఆంజనేయులు, కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ కల్పనా నాయుడు విదేశీ నిపుణుడు ప్రొఫసర్ థర్మ్ రత్నరాజా ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ప్రొఫెసర్ ఆంజనేయులు మాట్లాడుతూ.. ఈసీఈ కార్యకలాపాలు, 5జీ కమ్యూనికేషన్ టెక్నాలజీ రంగంలో ఈ విభాగం చేస్తున్న పరిశోధనలను వివరించారు. 5జి కమ్యూనికేషన్ టెక్నాలజీ అభివృద్ధి, పరిశోధనల్లో వరంగల్ నిట్ ఈసీఈ కీలక భూమిక పోషిస్తున్నదన్నారు.



వరంగల్ నిట్‌లో కొత్త కోర్సును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న ఎడిన్‌బర్గ్ వర్సిటీ ప్రొఫెసర్ థర్మ్ రత్నరాజా

ప్రొఫెసర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ వరంగల్ నిట్‌కు పలు జీయాన్ కోర్సులు, స్పార్క్ ప్రాజెక్టులు మంజూరయ్యాయని తెలిపారు. జీయాన్ కోర్సుల 5వ దశ ఉపన్యాస సేషన్ల ప్రత్యక్ష ప్రసారాన్ని ప్రారంభించిందని, జియాన్ కోర్సులకు ప్రత్యక్షంగా హాజరుకాలేకపోయిన వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. 5జి కమ్యూనికేషన్ టెక్నాలజీలో పని చేస్తున్నవారు తమ వృత్తిలో మరింతగా రాణించడానికి ఈ రంగంపై మరింతగా దృష్టి పెట్టాలని అన్నారు. ప్రొఫెసర్ వేణు ప్రసాద్ మాట్లాడుతూ సమీప భవిష్యత్తులో 5జీ కమ్యూనికేషన్ టెక్నాలజీ నూతన పరిశోధనలకు విదేశీ నిపుణులతో కలిసి పని చేయాలని సూచించారు.

అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా

- మరిపెడలో 80 కేజీలో ఎండు గంజాయి పట్టివేత
- వివరాలు వెల్లడించిన తొర్రూరు డీఎస్పీ కృష్ణకిశోర్

మరిపెడ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : గంజాయి రవాణ చేసినా, విక్రయించినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని, అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచామని తొర్రూరు డీఎస్పీ కె.కృష్ణ కిషోర్ హెచ్చరించారు. సోమవారం మరిపెడ మండలంలో పట్టుబడిన గంజాయి కేసు వివరాలు ఇలా ఉన్నాయి.. విశ్వసనీయ సమాచారం మేరకు మరిపెడ మండలంలోని పురుషోత్తామాయగూడెం శివారులో మరిపెడ ఎస్‌హెచ్‌వో బొలగాని సతీష్, సీరోలు ఎస్సై నగేష్ సిబ్బందితో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అటుగా వస్తున్న టాటా మ్యాజిక్ ట్రాలీని ఆపి తనిఖీ చేశారు. అందులో సుమారు 80 కేజీల ఎండు గంజాయి ఉన్నట్టు గుర్తించారు. నిందితులు వైజాగ్‌లోని సీలేరులో గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయించేందుకు మరిపెడ మీదుగా తరలిస్తున్నట్టు విచారణలో వెల్లడైంది. గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులు ఆంధ్రప్రదేశ్ అల్లూరి జిల్లా చింతూరుకు చెందిన కొర్ర నర్సింగ్, వంతల మోహన్‌బాబు, వంతల సద్దు అనే ముగ్గురిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.



పట్టుకున్న గంజాయిని చూపుతున్న డీఎస్పీ కృష్ణకిషోర్


పట్టుబడిన గంజాయి విలువ సుమారు 20 లక్షలు ఉంటుందని డీఎస్పీ తెలిపారు. గంజాయిని చాకచక్యంగా పట్టుకున్న సీఐ రాజ్‌కుమార్‌గౌడ్, మరిపెడ, సీరోలు ఎస్సైలు బీ సతీష్, నగేష్, పీసీలు నరేష్, అనిల్‌కుమార్, సంజీవరావును డీఎస్పీ అభినందించారు.

తరగతి గదిలోనే భావి శాస్త్రవేత్తలు

- జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో జనగామ అదనపు కలెక్టర్



ఎగ్జిబిట్ గురించి వివరిస్తున్న విద్యార్థి సాచేత్



ఎగ్జిబిట్‌ను ప్రదర్శిస్తున్న కొడకండ్ల కేజీబీవీ విద్యార్థినులు

జనగామ కల్చరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తరగతి గదిలోనే భావి భారత శాస్త్రవేత్తలు తయారవుతారని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. సోమవారం జనగామలోని సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

విద్యార్థుల్లో దాగిన సృజనాత్మకతను ఉపాధ్యాయులు వెలికితీయాలన్నారు. రాబోయే రోజుల్లో జనగామ ప్రాంతం శాస్త్రవేత్తల నిలయంగా మారాలన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

రెండు రోజుల పాటు జరగనున్న జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన 265 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. మొదటి రోజు ప్రదర్శనలో 6 మం డలాలకు చెందిన 10 వేల మందికి పైగా విద్యార్థులు ఈ ప్రదర్శనను తిలకించారు. డీఈవో ఎం.రమేష్ ఆధ్వ ర్యంలో అధికారులు ప్రదర్శనకు అన్ని ఏర్పాట్లు చేశారు. విద్యార్థుల్లో శాస్త్రీయ నైపుణ్యం పెంపొందించడం, సమాజానికి ఉపయోగపడే ఎన్నో ఎగ్జిబిట్లను ప్రదర్శించారు.

నేడు సందర్శించే మండలాల విద్యార్థులు

ఈనెల 10న సైన్స్ ఫెయిర్ చివరి రోజున మరికొన్ని మండలాలకు చెందిన విద్యార్థులు ఈ ప్రదర్శనను తిలకిస్తారు. బచ్చన్నపేట, జనగామ, నర్మెట, లింగాల ఘణపురం, తరిగొప్పుల, రఘునాథపల్లి మండలాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శనను తిలకించే అవకాశం కల్పించినట్లు జిల్లా సైన్స్ అధికారి ఉపేందర్ తెలిపారు. కార్యక్రమంలో డీఈవో ఎం.రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మునిసిపల్ చైర్ పర్సన్ పోకల జమున, ఇన్‌స్పైర్ పరిశీలకులు పింటు హత్తి, పాఠశాల ప్రిన్సిపాల్ మరియ జోసెఫ్, జిల్లా సైన్స్ అధికారి సీహెచ్.ఉపేందర్, డీసీఈబీ కార్యదర్శి చంద్రభాను, ఏసీజీఈ టి.రవికుమార్, జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు బొమ్మనబోయిన శ్రీనివాస్, తోట రాజు, నరసింహారావు, ఎంఈవో వంగాల రాజేందర్, రఘునందన్‌రెడ్డి, కళావతి, పి.రమేష్, ఎం.మల్లికార్జున్, రాజేందర్, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులుగా బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ బంద్

కేబుల్ నెట్, మొబైల్ వినియోగదారుల ఇబ్బందులు

కేసముద్రం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని బీఎస్ఎన్ఎల్‌కు చెందిన కేబుల్ ఇంటర్ నెట్, మొబైల్ సిగ్నల్ రెండు రోజులుగా బంద్ అయింది. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియం సమీపంలో ఒక ఇంటి నిర్మాణంలో ఆదివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో భూమిలో ఉన్న బీఎస్ఎన్ఎల్ వైరు తెగిపోయినట్లు సమాచారం. ఫలితంగా కేసముద్రం, పెనుగొండ, బేరువాడ తదితర ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ బంద్ కాగా సోమవారం రాత్రి వరకు కూడా పునరుద్ధరణ కాలేదు. దీంతో బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇతర ప్రైవేటు మొబైల్ కంపెనీలు రీచార్జ్ ధరలు విపరీతంగా పెంచడంతో బీఎస్ఎన్ఎల్‌కు గత రెండు నెలల కాలంలో అధిక మంది మొబైల్ నెంబర్ పోర్టబుల్(ఎంఎన్‌పీ) విధానంలో ప్రభుత్వ రంగ సంస్థకు తమ నెట్‌వర్క్‌ను మార్చుకున్నారు. మిగతా ప్రైవేటు కంపెనీలతో పోలిస్తే సగానికి సగం ధరకే రీచార్జీ ధరలు ఉండడంతో ఈ మధ్యకాలంలో ఎక్కువ మంది ఆకర్షితులయ్యారు. సిగ్నల్ నాణ్యత తక్కువగా ఉన్నప్పటికీ రీచార్జీ ధరలు చౌకగా ఉండడంతో సంస్థకు చెందిన సెల్‌టవర్ ఉన్న ప్రాంతా ల్లో ఆ నెట్‌వర్క్‌కు మారుతున్నారు. ఇక కేబుల్ ద్వారా ఇంటర్‌నెట్ సేవలు పొందే వారు కూడా కేసముద్రంలో వందల మంది ఉన్నారు.



కేసముద్రంలోని బీఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజ్

వందల సంఖ్యలో ఉన్న నెట్, మొబైల్ వినియోగదారులు రెండు రోజులుగా ఎలాంటి సమా చార సంబంధాలు లేకుండా ఉండిపోయారు. తమ రోజువారీ పనులకు ఆటంకం ఏర్పడుతూ ఇబ్బందులు పడుతున్నారు. ఇతర ప్రైవేటు నెట్‌వర్క్‌లు అవాంతరాలు ఏర్పడితే నిమిషాల్లో సిగ్నల్‌ను పునరుద్ధరిస్తుండగా బీఎస్ఎన్ఎల్‌లో మాత్రం రెండు రోజులవుతున్నా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవడంతో వినియోగదారుల నుంచి నిరసనలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే బీఎస్ఎన్ఎల్ సిగ్నల్‌ను పునరుద్ధరించి కేబుల్ ఇంటర్‌నెట్, మొబైల్ సిగ్నల్‌ను పునరుద్ధరించాలని వినియోగదారులు కోరుతున్నారు.

వరంగల్ మార్కెట్ ధరలు

(రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
మక్కలు (బిల్టీరకం)	2390	2080
పల్లికాయ (సూక)	4001	4000
పల్లికాయ (పచ్చిది)	5700	5500
కందులు	....	....
పెసళ్లు	6812	6000
పత్తి	6950	5800
పసుపు (కాడి)	11179	11000
పసుపు (గోల)	10899	10500
తేజ మిర్చి	12000	9000
తేజ మిర్చి కొత్తది	14500	12000
తేజ ఏసీ	15800	14000
వండర్‌హాట్ ఏసీ	14000	11000
యూఎస్341 ఏసీ	14000	11000
దేశీ ఏసీ	....	....
సింగిల్‌పట్టి ఏసీ	....	....
తాలు మిర్చి	7000	3000

- వరంగల్ వ్యవసాయం

జాతీయస్థాయి క్రీడలకు శోభన్



పాలకుర్తి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) జాతీయ స్థాయి టెన్నిస్ వాలీబాల్ క్రీడలకు మల్లంపల్లి జడ్పీ పాఠశాల విద్యార్థి గుగులోత్ శోభన్ ఎంపికయ్యాడని జిల్లా టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి తేజావత్ మోహన్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 7, 8 తేదీల్లో జిల్లా కేంద్రంలోని ధర్మకంచ జడ్పీ పాఠశాల మైదానంలో జరిగిన రాష్ట్ర స్థాయి టెన్నిస్ వాలీబాల్ క్రీడల్లో మంచి ప్రతిభ కనబరచడంతో జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయ్యాడు. 31, జనవరి 1, 2 తేదీల్లో వారణాసిలో జరిగే జాతీయ స్థాయి క్రీడల్లో శోభన్ పాల్గొంటాడని తెలిపారు.

ఏపీ జూనియర్ సివిల్ జడ్జికి సన్మానం

దేవరుప్పుల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఏపీ జూనియర్ సివిల్ జడ్జి పెండెం ముఖేష్‌కుమార్‌ను ఆదివారం ఎస్ఆర్పీ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. సీతారాంపురంనకు చెందిన ముఖేష్‌ను ఆ గ్రామ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ అంబటి యాకన్న, ప్రతినిధులు పగిడిపెల్లి సతీష్, బాషిపాక సుధాకర్, అనంతుల శివకుమార్, పుప్పాల సోమేశ్వర్, దొడ్డి రమేష్, పెండెం ఉపేందర్‌లు కలిసి హైదరాబాద్‌లో ముఖేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మెన్ యాకన్న మాట్లాడుతూ ముఖేష్ కష్టపడి చదివి సివిల్ జడ్జీ సాధించి యువతకు ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు. ముఖేష్ మరెన్నో గొప్ప విజయాలు సాధించాలన్నారు. ముఖేష్ సివిల్ జడ్జీగా ఎంపికై తల్లిదండ్రుల పేరు నిలిపాడన్నారు.



ముఖేష్‌కుమార్‌ను సన్మానిస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు



గిరిజన దర్బార్‌లో వినతులు స్వీకరిస్తున్న పీవో చిత్రామిశ్రా

గిరిజనుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి : ఐటీడీవో పీవో

ఏటూరునాగారం రూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గిరిజనుల సమస్యలను సెక్టోరియల్ అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా తెలిపారు. ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో గిరిజనుల నుంచి ఆమె వినతులు స్వీకరించారు. గిరిజన దర్బార్‌లో మొత్తం 20 మంది తమ సమస్యలను పీవో దృష్టికి తీసుకెళ్లారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహంలో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి అభివృద్ధి సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా సురేష్ వినతిపత్రం అందజేశారు. 2024లో మేడారంలో నిర్వహించిన ఆదివాసుల సమ్మేళనానికి సంబంధించిన బిల్లును చెల్లించాలని వట్టం ఉపేందర్ కోరారు. పోడుభూమికి ఆర్వోఎఫ్ఆర్ పట్టాలిప్పించాలని ఏటూరునాగారం మండలం చల్పాక గ్రామానికి చెందిన చాట్ల సమ్మక్క విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ ఇసుక సొసైటీల నిర్వహణను చేపట్టాలని ఈసం రాజు పీవోకు వినతి పత్రం అందించారు. గ్రామంలో సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని ములుగు జిల్లా మంగపేట మండలం పగిడిపల్లి గ్రామస్థులు కోరారు.

ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు పడుతున్నానని జీవనోపాధి కల్పించాలని ములుగు జిల్లా వాజేడుకు కుడుముల సతీష్ వేడుకున్నారు. సీఎం గిరివికాసం పథకం ద్వారా పొలంలో బోరు, మోటారు, విద్యుత్తు సౌకర్యం కల్పించాలని భూపాలపల్లి రేగొండ మండలం రామన్నగూడానికి చెందిన బానోత్ రాములు వినతిపత్రం అందించారు. సేల్స్ డిపోలో సేల్స్‌మన్ పోస్టును ఇప్పించాలని మంగపేట మండలం కొత్తపల్లికి చెందిన పెండెం నాగేశ్వర్‌రావు కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో కాంతికుమార్, ఎస్‌డీసీ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సోమన్నకు నాగపడిగ బహూకరణ

పాలకుర్తి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి ఆలయానికి హైదరాబాద్‌కు చెందిన భక్తులు ఉల్లి మాధవి, చంద్రశేఖర్ దంపతులు సోమవారం దేవస్థానం అధికారులకు రూ.45 వేలు విలువగల వెండి నాగడిగను అందచేశారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ తమ కుటుంబానికి ఇలవేల్పు దైవమైన శ్రీ సోమేశ్వరాలయానికి ఏడాదికి ఒక సారి వచ్చి మొక్కులు తీర్చుకుంటామని తెలిపారు. కోరిన కోర్కెలు తీర్చినందుకు వెండి నాగపడిగను ఆలయ సూపరింటెండెంట్ వెంకటయ్యకు అందజేసినట్లు తెలిపారు.

ఎస్సై ఆత్మహత్య కేసులో దర్యాప్తు ముమ్మరం

వాజేడు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా వాజేడు ఎస్సై రుద్రారపు హరీశ్ (29) ఆత్మహత్య కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసినట్టు తెలుస్తోంది. రివాల్వర్‌తో కాల్చుకొని హరీశ్ ఆత్మహత్య చేసుకున్నప్పుడు ఆయన గదిలో ఉన్న యువతి ఓ మీడియా చానెల్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ ఈ ఉదంతంలో తన తప్పేమీ లేదని ప్రకటించి నేపథ్యంలో పోలీసులు దర్యాప్తును మరింత వేగవంతం చేసినట్టు సమాచారం. ఎస్సై ఆత్మహత్యకు కారణాలకు సంబంధించి కీలక సమాచారాన్ని సేకరిస్తున్నట్టు తెలుస్తోంది. హరీశ్ ఆత్మహత్య చేసుకున్న గది నుంచి డిసెంబరు 2న ఫోరెన్సిక్ నిపుణులు, క్లూస్‌టీం సభ్యులు వేలిముద్రలు, సెల్‌ఫోన్లు ఇతర వస్తువులు, పలు ఆధారాలను సేకరించారు. హరీశ్ ప్రియురాలుగా చెబుతున్న యువతిని ఇక్కడి పోలీసులు అ ఆమె సొంతూరుకు తీసుకెళ్లి అక్కడి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. అనంతరం ఆమె ఓ చానెల్‌లో ఆమె మాట్లాడుతూ ఎస్సై ఆత్మహత్యకు తాను కారణం కాదని చెప్పింది. తనకు హరీశ్ కొత్త జీవితాన్ని ఇస్తానని అన్నాడని పేర్కొంది. దీంతో ఈ కేసులో మరో కోణం తెరపైకి వచ్చింది. ఈ క్రమంలో పోలీసులు కేసును ఛేదించేందుకు దర్యాప్తును మరింత ముమ్మరం చేశారు. రిసార్టు గదిలో ఏం జరిగిందోనని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిసింది.

సోమవారం రిసార్టు గదిని పోలీసులు మళ్లీ పరిశీలించినట్లు సమాచారం. రిసార్టు సిబ్బందితో సైతం ఆత్మహత్యకు సంబంధించి మరింత సమాచారం తెలుసుకొనే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. ఎస్సై హరీశ్, ఆ యువతి కాల్ డేటాను సైతం పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఆ రోజు ఎస్సై మిత్రుడు కూడా యువతితో మాట్లాడటంతో అతడి ప్రమేయంపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఈ కేసుకు సంబంధించి జిల్లా పోలీసు అధికారులు త్వరలో పూర్తి వివరాలను వెల్లడించే ఆస్కారం ఉంది. దీంతో పోలీసులు ఈ కేసులో ఆచీతూచి వ్యవహరిస్తున్నట్లు సమాచారం.

ఆయిల్‌పామ్ సాగుకు అనుకూలం

మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఆయిల్‌పామ్ సాగుకు మహబూబాబాద్ జిల్లా అనుకూలమని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవం, మన పండుగ-తెలంగాణ పండుగ సందర్భంగా మహబూబాబాద్‌లోని జిల్లా ఉద్యానశాఖ కార్యాలయం నుంచి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మరియన్న మాట్లాడుతూ.. పంట మార్పిడిపై రైతులు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగుతో ఆదాయం బాగా వస్తుందని, ప్రస్తుతం టన్ను గెలల ధర రూ.20413 వరకు ఉందని చెప్పారు.

గతేడాది ఇదే డిసెంబర్ నెలకు రూ.12534 మాత్రమే ఉందని చెప్పారు. నెల నెలకు ఆయిల్‌పామ్ గెలల ధరలు పెరుగుతున్నాయని, మహబూబాబాద్ జిల్లాలోని తోటలకు ఒక ఎకరంలో 10 టన్నుల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు. బై బ్యాక్ సౌకర్యం ఉన్న ఆయిల్‌పామ్ సాగు రోజురోజుకు వృద్ధి చెందుతుందని, జిల్లాలో 7880 ఎకరాల్లో అయిల్ పామ్ సాగు చేస్తున్నట్లు చెప్పారు. ఎకరానికి రూ. లక్ష వరకు ఆదా యం వస్తుందని చెప్పారు. ప్రతిరైతు అయిల్‌పామ్ సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఆయిల్‌పామ్ సాగు చేస్తే నాలుగో సంవత్సరం వరకు బిందు సేద్యంతో కలిపి రూ.50,918 ల వరకు రాయితీ లభిస్తుందని తెలిపారు.

బిర్యానీ, చిరుతిళ్లు తీసుకురావొద్దు

సంక్షేమ హాస్టళ్ల వద్ద ఫ్లెక్సీల ఏర్పాటు

నెహ్రూసెంటర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా వసతి గృహాల్లో ఫుడ్ పాయిజన్ అవుతున్న సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లోకి బయటి ఫుడ్‌ను అనుమతించవద్దని టీచర్లు, వార్డెన్లను ఏటీడీవో దేశీరాంనాయక్ సోమవారం ఆదేశించారు. వసతి గృహాల్లో ఎలాంటి ఫుడ్‌పాయిజన్, ఇతర ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి వసతి గృహాల ముందు సూచిక బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సిబ్బంది ఆదేశించారు. ఈ క్రమంలో మానుకోట వసతి గృహం ఎదురుగా ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.



ఆశ్రమ పాఠశాల గేటుకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

పత్తి కొనుగోళ్లలో..

అక్రమాల కట్టడికి వాట్సాప్

- పారదర్శకతే లక్ష్యంగా చర్యలు
- రైతులకు సాంకేతికతతో ప్రయోజనం
- వరంగల్ రీజియన్ మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్



వాట్సాప్ నెంబరు : 88972 81111

వరంగల్ వ్యవసాయం, డిసెంబరు 9 : (ఆంధ్రజ్యోతి) : పత్తి రైతులకు ప్రయోజనకరంగా.. మార్కెట్లో పంటను అమ్ముకునే క్రమంలో వారికి ఇబ్బందులు తలెత్తకుండా మార్కెటింగ్ శాఖ, సీసీఐ సాంకేతికతను వినియోగిస్తున్నాయి. వాట్సాప్ ద్వారా సమాచారమిస్తూ వారికి దన్నుగా నిలుస్తున్నాయి. ఈ క్రమంలో కొత్తగా తీసుకువచ్చిన మొబైల్ వాట్సాప్ నం.88972 81111 రైతులకు ప్రయోజనకరంగా మారింది. ఈ క్రమంలో పత్తి రైతులు సీసీఐ నిబంధనలకు అనుగుణంగా పత్తి విక్రయించి మద్దతు ధర పొందేందుకు సాంకేతికత ఏ మేరకు ఉపయోగపడుతోందో వరంగల్ రీజియన్ మార్కెటింగ్‌శాఖ జాయింట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ సోమవారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు.

ఇంటర్వ్యూ INTERVIEW

ఆంధ్రజ్యోతి : వరంగల్ రీజియన్ పరిధిలో సీసీఐ పత్తి కొనుగోళ్లు ఎలా జరు గుతున్నాయి? దళారుల దందా మరింతగా ఉందన్న ప్రచారంపై మీ స్పందన?

జేడీ శ్రీనివాస్ : ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతుకు మేలు చేయాలనే సంకల్పంతో రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ పలు కఠిన చర్యలు తీసుకుంది. దళారులను దరి చేరనియవద్దనే లక్ష్యంతో సాంకేతికతను ఉపయోగించుకుంటోంది. కొత్తగా సాఫ్ట్‌వేర్‌ను తయారుచేయించి రాష్ట్రంలో పత్తి సాగు చేసిన రైతుల సమచారాన్ని మొత్తం వ్యవసాయశాఖ ద్వారా సేకరించింది. ఏ జిల్లాలో, ఏ మండలంలో, ఏ గ్రామంలో, ఏ రైతు ఎంత విస్తీర్ణంలో పత్తి సాగు చేశాడో.. ఆ మొత్తం వివరాలు ఈ సాఫ్ట్‌వేర్‌లో నిక్షిప్తం చేశారు. పత్తి పండించిన రైతు మద్దతు ధర పొందేందుకు వీలుగా పూర్తి సమచారం వాట్సాప్ ద్వారా తెలుసుకునేలా చర్యలు తీసుకుంది. దీని వల్ల రైతులు తప్ప దళారులు సీసీఐకి అమ్ముకునేలా వీలులేకుండా చేసింది.

ఆంధ్రజ్యోతి : సీసీఐ పత్తి కొనుగోల్లు ఎలా సాగుతున్నాయి?

జేడీ: ఆధునిక సాంకేతికతను వినియోగించడం వల్ల ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా సీసీఐ పత్తి కొనుగోళ్ల సాఫీగా సాగుతున్నాయి. ఏదైనా చిన్న సమస్య తలెత్తిన వెంటనే మా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటున్నారు. పత్తి కొనుగోళ్లలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : వరంగల్ రీజియన్‌లో ఎన్ని సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేశారు?

జేడీ: రీజియన్ పరిధిలో 19జిల్లాలో మొత్తం గత సీజన్‌లో 149 ఏర్పాటు చేస్తే ఈ సీజన్‌లో 186 కేంద్రాలను ఏర్పాటు చేశారు. రైతులకు అనుకూలంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుని ఏర్పాటు చేశారు.

ఆంధ్రజ్యోతి : సీసీఐ, వ్యాపారులు ఎంత కొనుగోలు చేశారు ? గతేడాదికి ఇప్పటికీ ఏమైనా రైతుల్లో మార్పు కనిపించిందా..?

జేడీ: గతేడాది రీజియన్ పరిధిలో పత్తి సీజన్‌లో వ్యాపారస్థులు 14.71.359 క్వింటాళ్లు, సీసీఐ 9.60.985 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసింది. ఈ సీజన్‌లో డిసెంబరు 3 వరకు ఉన్న రిపోర్టు ప్రకారం ప్రైవేటు 15.58.805 క్వింటాళ్లు, సీసీఐ 46.80.291 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసింది.

ఆంధ్రజ్యోతి : ఈ సీజన్‌లో రైతులు సీసీఐకే పత్తిని అమ్ముకున్నారంటే కారణం ఏమై ఉంటుంది?

జేడీ: చాలా వరకు పత్తి రైతుల్లో అవగాహన పెరిగింది. ప్రతీ రైతు లేదా వారి పిల్లలు మొబైల్ ఫోన్లు వినియోగిస్తున్నారు. కొత్తగా తయారు చేసిన సాఫ్ట్‌వేర్‌తో పాటు మొబైల్ వాట్సాప్ ద్వారా రైతులు లేదంటే వారి పిల్లలు పూర్తి సమాచారాన్ని తెలుసుకుంటున్నారు. పారదర్శకత కనిపిస్తోంది. దళారులు మిల్లులకు పోయినా కొనుగోలు చేసేందుకు సాఫ్ట్‌వేర్ సహకరించదు. ఇక రెండో కారణం సీసీఐతో పోలిస్తే వ్యాపారులు తక్కువ దరకు కొనుగోలు చేయడం వల్ల రైతులు సీసీఐకి అమ్మేందుకే ఆసక్తి చూపుతున్నారు. డబ్బులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమవుతుండడంతో ఎలాంటి ఇబ్బందులు లేకపోవడం వల్ల రైతులు సీసీఐకి అమ్ముకుంటున్నారు.

15న జిల్లా స్థాయి ఖో-ఖో ఎంపికలు

వరంగల్ స్పోర్ట్స్ డిసెంబరు 9 : (ఆంధ్రజ్యోతి) : వరంగల్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15న హనుమకొండ జేఎన్‌ఎస్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సీనియర్స్ బాలబాలికల ఖో-ఖో ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి శ్యాం ఒక ప్రకటనలో తెలిపారు. ఇక్కడ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు జనవరి 9 నుంచి 11 వరకు వరంగల్ జిల్లా గీసుగొండలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ఖో-ఖో చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకై సెల్ 99633 36559 నెంబర్‌లో సంప్రదించాలని శ్యాం సూచించారు.

బేరాలు బదిలీలు!

(5వ పేజీ తరువాయి)

పరస్పర బేరాలకు అడ్డాగా మారుతున్నట్లు ఉపాధ్యాయులే చర్చించుకుంటున్నారు.

చేతులు మారనున్న వందల కోట్ల రూపాయలు

2022లో పరస్పర బదిలీలకు పచ్చ జెండా ఊపినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా వందల కోట్ల రూపాయలు చేతులు మారినట్లు అప్పట్లో చాలా పెద్ద చర్చ నే జరిగింది. ఇప్పుడు అదే తరహాలో వందల కోట్ల రూపాయలు చేతులు మారనున్నట్లు విద్యాశాఖలో చర్చ జరుగుతోంది. 2022లో గరిష్ఠంగా కరీంనగర్ జిల్లాలో ఓ బదిలీకి రూ.36 లక్షలు పలుకగా, ఇప్పుడది రూ.50 లక్షల వరకు చేరుకుంటుందనే అభి ప్రాయాన్ని ఉపాధ్యాయ వర్గా లు వెల్లడిస్తున్నాయి. 2017 డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులే వారి సొంత జిల్లాలకు తిరిగి వచ్చేం దుకు ఆసక్తి చూపుతుండటం, స్పౌజ్ కేటగిరీల్లో అవకాశం దొరకని పరిస్థితి ఉన్నవారు పరస్పర బదిలీలకు ప్రయత్నాలు ప్రారంభించడంతోనే ఈసారి ఎక్కువ పెరిగే అవకాశాలున్నట్లు ఉపాధ్యాయ వర్గాలు అభిప్రా యాలను వ్యక్తం చేస్తున్నారు.

డీఈవో కార్యాలయాలే అడ్డాలు

పరస్పర బదిలీలకు బేరాలు కుదుర్చుకునేందుకు డీఈవో కార్యాలయాలే అడ్డాలుగా చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఉపాధ్యాయ గ్రూపుల్లో వస్తున్న పోస్టులను చూస్తున్న ఆశావహులు డీఈవో కార్యాలయాల వద్దకు వస్తే ఓ మాట మాట్లాడుకుందామని ఫోన్లు చేస్తున్నట్లు సమాచారం. అయి తే కార్యాలయాల్లో పనిచేస్తున్న కొంతమంది సిబ్బంది సైతం పరస్పర బదిలీలకు ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నట్లు తెలు స్తోంది. ఇక కొంతమంది ఉపాధ్యాయులు గ్రూపుల్లోని పోస్టులతో పరస్పర బదిలీల ఏజెంట్లుగా మారినట్లు సమాచారం.

యాప్‌లు, గూగుల్‌లో..

మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్లకు ఆసక్తి ఉన్నవారి వివరాల కోసం ప్రత్యేక యాప్‌లు, వెబ్ పేజీలు పుట్టుకొస్తున్నాయి. గూగుల్ ఫాముల్లో ఆశావహులు వివరాలు పంపించాలంటూ వాట్సాపుల్లో పోస్టులు వస్తున్నట్లు తెలిసింది.

ఆశావహుల మధ్య మధ్యవర్తిత్వం జరుపుతూ కమీషన్లను సైతం మాట్లాడుకుంటున్నట్లు తెలుస్తోంది. మరికొంత మంది ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్న ఉపాధ్యాయులు.. సందులో సడేమియాగా మారి ఆశావహులకు పెట్టుబడుతో వారి వడ్డీ వ్యాపారాన్ని విస్తరిస్తున్నట్లు వినికిడి.

హనుమకొండ, వరంగల్ జిల్లాలకే ఎక్కువ ఆసక్తి

హనుమకొండ, వరంగల్ జిల్లాలకే పరస్పర బదిలీల ఆశావహులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. హనుమకొండ జిల్లాకు స్పౌజ్, మెడి కల్, పరస్పర బదిలీలకు సుమారు 350కిపైగా ఉపాధ్యా యులు దరఖాస్తులు చేసుకోను న్నట్లు సమాచారం. వరంగల్ జిల్లాకు సుమారు 250 మందికి పైగా జనగామ జిల్లాకు 200కు పైగా, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు తక్కువ సంఖ్యలో దరఖాస్తులు చేసుకోనున్నట్లు తెలిసింది. స్పౌజ్, మెడికల్ కేటగిరీల్లో తగినన్నీ పోస్టులు లేకపోవడంతో పరస్పర బదిలీలకే ఎక్కువగా ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం.



మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్ టీచర్ల వివరాలు పొందుపరుస్తామంటూ ఓ వెబ్ పేజ్

వాట్సాప్ గ్రూపుల్లో వివరాలు

- మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని సోషల్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిస్తున్న ఓ ఉపాధ్యాయుడు వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు పోస్టు పెట్టారు.
- ఖిలావరంగల్ మండలంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయురాలు మహబూబాబాద్ జిల్లాకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు పెట్టారు.
- మరో యేడాదిలో రిటైర్డ్ కానున్న ఓ స్కూల్ అసిస్టెంట్ తాను హనుమకొండ మండలం నుంచి ఎక్కడికైన వెళ్లాతానంటు వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు పెట్టారు.
- జనగామ జిల్లాలో పనిచేస్తున్న తాను ఏ జిల్లాకైనా రెడీ అంటూ రిటైర్‌మెంట్‌కు దగ్గరగా ఉన్న ఓ ఎస్జీటీ ఉపాధ్యాయుడు వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు పెట్టారు.
- జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు వచ్చేందుకు ఎవరైనా ఉంటే తనను సంప్రదించాలని ఓ స్కూల్ అసిస్టెంట్ వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు పెట్టారు.
- మహబూబాబాద్ జిల్లాకు ఎవరైనా వస్తే తనను సంప్రదించాలని ఓఎల్‌ఎఫ్‌ఎల్ హెడ్మాస్టర్ పోస్టుపెట్టారు.
- నర్సంపేట మండలం పరిధిలో పనిచేస్తున్న ఓ ఎస్జీటీ ఉపాధ్యాయుడు సిద్దిపేట వాళ్లు తనను సంప్రదించాలంటూ పోస్టు పెట్టారు.
- ములుగు జిల్లా ఏటూరునాగారం మండల పరిధిలో పనిచేస్తున్న ఓ జూనియర్ ఉపాధ్యాయుడు.. తనకు వరంగల్, హనుమకొండ జిల్లాల్లో రోడ్ సైడ్ పాఠశాలలకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు పోస్టు పెట్టారు.

ఓం.. ఓం.. అయ్యప్ప

- శరణుఘోషతో మార్మోగిన నర్సంపేట
- మాదన్నపేట చెరువు వద్ద కనుల పండువగా పంబారట్
- వేలాదిగా తరలొచ్చిన మాలధారులు, భక్తులు



ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపు రథం వద్దకు తీసుకొస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, స్వప్న దంపతులు

నర్సంపేట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : అయ్యప్ప శరణు ఘోషతో నర్సంపేట మారుమోగింది. శబరిమలై సన్నిదానం తరహాలో సోమవారం మాదన్నపేట చెరువు వద్ద పంబారట్టు ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. నర్సంపేట శ్రీధర్మశాస్తా అయ్యప్పస్వామి దేవాలయంలో 24వ మండల పూజా మహోత్సవాల్లో భాగంగా బీఆర్‌ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, స్వప్న దంపతుల ఆధ్వర్యంలో గురుస్వామి సీహెచ్ వెంకటేశ్‌శర్మ ఈ వేడుకలను నిర్వహించారు. ఆలయ సేవా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు పైసా సురేశ్ కమిటీ సభ్యుల నేతృత్వంలో తాంత్రిక వేత్త, గురుస్వామి వెంకటేశ్ శర్మ వేద మంత్రోచ్ఛరణల నడుమ జల, పుష్ప తాంత్రిక పూజలను నిర్వహించారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి 11గంటల వరకు అయ్యప్ప దేవాలయంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేయగా.. మాలాదారులు, భక్తులతో కలిసి అయ్యప్ప ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా మాధన్నపేట చెరువు వద్దకు తీసుకొచ్చారు. ఈ క్రమంలో కళాకారుల డప్పుచప్పుళ్లు, మహిళల కోలాట నృత్యాలు, డోలు కళాకారుల విన్యాసాలు, మాలాధారుల నృత్యాలతో నర్సంపేట పట్టణంలో ఆధ్యాత్మికతతో ఓలలాడింది. ఆలయం నుంచి ప్రారంభమైన ఊరేగింపు అమరవీరుల స్థూపం, అంగడి సెంటర్, అంబేడ్కర్ సెంటర్, వల్లభ్‌నగర్ నుంచి కమలాపురం సమీపంలోని మాధన్నపేట చెరువు వరకు సాగింది. అనంతరం అయ్యప్పకు పంబారట్టు(జలక్రీడ) ఉత్సవాన్ని కనులవిందుగా నిర్వహించారు. అనంతరం చెరువు మెట్ల వద్ద వేదికపై విగ్రహాన్ని ప్రతిష్ఠించి పాలు, పెరుగు, నెయ్యి, విభూది, పంచదార, చందనం, పసుపు, పండ్లు, తేనె, జలంతో అభిషేకం చేశారు. అభిషేక సమయంలో ఆ ప్రాంతంలో గరుడ పక్షులు సంచరించడంతో అయ్యప్పస్వామి గరుడ రూపంలో వచ్చారంటూ భక్తులు శరణం అయ్యప్ప అంటూ వేడుకున్నారు. అభిషేకపూజల అనంతరం నూతనవస్త్రాలతో అలంకరించి స్వామికి ధూపదీప నైవేద్యం సమర్పించడంతో పంబారట్టు వేడుక ముగిసింది. ఈ వేడుక సందర్భంగా చెరువు కట్ట జాతరను తలపించింది. అనంతరం వేలాది మంది మాలధారులు, భక్తులకు మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలో పంబాసద్ది (భోజనం) ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు, ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో విరాజిల్లాలని, కొన్నేళ్లుగా అయ్యప్ప పంబారట్టుకు దాతగా కొనసాగుతుండటం, మాలధారులకు మహాన్నదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీరాంఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, అర్చకులు వినేశ్‌శర్మ, గురుస్వామి అనిల్‌కుమార్, ఓడీఎస్ చైర్మన్ రామస్వామినాయక్, బీఆర్‌ఎస్ నాయకులు, మునిసిపల్ వైస్ చైర్మెన్ మునుగాల వెంకటరెడ్డి, నాగెల్లి వెంకటనారాయణగౌడ్, నాగిశెట్టి ప్రసాద్, అప్పాల సుదర్శన్, రావుల సతీష్, బండి రమేశ్, ఎంవి.రామారావు, యాదగిరి, చంద్రమౌళి, బత్తిని శ్రీనివాస్, కొమాండ్ల జయమ్మ, గోపాల్‌రెడ్డి, వాసం కరుణ, నాయిని సునీత, శానబోయిన రాజ్‌కుమార్, మోదె పద్మనాభరెడ్డి, రామారావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్పకు జల క్రీడ నిర్వహిస్తున్న మాలధారులు



స్వామికి నమస్కరిస్తున్న మాలధారులు, భక్తులు



శిక్షణలో కానిస్టేబుళ్లకు సూచనలిస్తున్న ఎస్పీ పూజ

పీటీసీలో పీసీ టు హెచ్‌సీ శిక్షణ షురూ

813 మంది కానిస్టేబుళ్లకు ఆరు వారాల పాటు ట్రైనింగ్

మామునూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ మామునూరు క్యాంపు కార్యాలయంలోని పోలీసు శిక్షణ కళాశాలలో 813మంది పోలీస్ కానిస్టేబుళ్లకు ప్రమోషనల్ కోర్సు (పీసీ టూ హెచ్‌సీ) శిక్షణ ప్రారంభమైంది. కళాశాల ప్రిన్సిపాల్, ఎస్పీ ఇంజారపు పూజ సోమవారం ఈ శిక్షణను ప్రారంభించగా 6 వారాల పాటు కొనసాగనుంది. వివిధ జిల్లాల నుంచి హాజరైన 813 మంది కానిస్టేబుళ్ల శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం హెడ్ కానిస్టేబుళ్లుగా ఉద్యోగోన్నతి పొందనున్నారు. కార్యక్రమంలో డీఎస్పీలు రమేష్, వెంకటేశ్వర్‌రావు, రవీందర్, పాండు నాయక్, భిక్షపతి, ఆర్‌ఐలు చంద్రశేఖర్, మహేష్, నవీన్, కాశీరాం, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



శిక్షణకు హాజరైన వివిధ జిల్లాల కానిస్టేబుళ్లు

లౌకిక జీవన విధానాన్ని పెంపొందించాలి


ఆచార్య కాత్యాయిని విద్మహే



ఎస్‌ఆర్‌ఎఫ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న కవులు, రచయితలు

హనుమకొండ కల్చరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఆధునిక రాజ్యాంగం రాసుకొని ఏడున్నర దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ దేశంలో మత ప్రసక్తి లేని రాజ్యపాలనను మనమింకా నెలకొల్పలేకపోయామని లౌకిక ప్రజాస్వామిక జీవన సంస్కృతికి పెంపొందించాల్సిన ఆవశ్యకత ఉందని కేయూ సీనియర్ ఆచార్యులు కాత్యాయిని విద్మహే అన్నారు. సోమవారం హనుమకొండ కాళోజీ విగ్రహం వద్ద ఈ నెల 14న మహబూబ్‌నగర్‌లో జరిగే సమూహ సెక్యూలర్ రైటర్స్‌ఫోరం మహాసభ పోస్టర్‌ను ఫోరం బాధ్యుడు డాక్టర్ మెట్టు రవీందర్, ఇతర కవులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిటీష్ పాలకుల నుంచి మొదలు స్వాంతంత్ర్య అనంతరం ఏలిన భారత పాలకులు కూడా ప్రజలను ఇంకా కులమతపరంగా చీలుస్తూ అధికార పీఠాలను ఎక్కుతున్నారని అన్నారు. ఫలితంగా మతతత్వ ఉన్మాదమే రాజ్యపాలనగా సామాజిక సాంస్కృతిక విధానంగా మారి విషమ పరిస్థితులు నెలకొన్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నవలాకారుడు అంపశయ్య నవీన్, పొట్లపల్లి శ్రీనివా సరావు, గంగాధర్, అనిశెట్టి రజిత, ఎం.శ్యామల, కర్రె సదాశివ్, డాక్టర్ వెంకట్‌రావు, బిల్ల మహేందర్, వెంగల్‌రెడ్డి, పాణి, బ్రహ్మచారి తదితర అనేక మంది కవులు, రచయితలు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి

వరంగల్ కలెక్టరేట్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 15, 16 తేదీల్లో గ్రూప్-2 సర్వీస్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో గ్రూప్-2 పరీక్ష నిర్వహణపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ గ్రూప్-2 పరీక్షకు 10,310 మంది హాజరవుతుండగా 28 సెంటర్లు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇందు కోసం 5 రూట్ ఆఫీసర్లు, 28 డిపార్ట్‌మెంటల్ అధికారులను, ప్రతీ సెంటరుకు 5 నుంచి 10 మంది జూనియర్ అసిస్టెంట్లను నియమించామన్నారు. పరీక్ష సమయానికి ముందుగానే అభ్యర్థులు చేరుకునేలా ఆయా రూట్లలో బస్సులు నడుపాలని ఆర్టీసీ డీఎంను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ ఎన్.రవి, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సామాజిక రుగ్మతలపై కామెడీ చురకలు

- చుట్టూ జరిగే సంఘటనలే ఇతివృత్తాలు
- 'వరంగల్ డైరీస్'తో వీక్షకులను షేక్ చేస్తున్న లోకల్ టాలెంట్
- 17లక్షల మంది సబ్‌స్క్రైబర్లు.. 31కోట్ల వ్యూయర్స్
- ఈ వేదిక నుంచే ప్రముఖ రియాలిటీ షోలోకి నబీల్ ఎంట్రీ

యువ

హనుమకొండ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): 'నదిలా కదిలే కడలే నీవే.. కలలే నిజమై నడిచే నావే..' అంటూ సుమధురంగా సాగే ఓ వీడియో సాంగ్.. అందులో వినికిడి లోపం ఉన్నవాళ్లను చిన్నచూపు చూడవద్దన్న ఓ సందేశంతో కూడిన షార్ట్ ఫిల్మ్. వృద్ధులను పనికిరాని వస్తువులా తీసిపారేసే వారికి కామెడీగానే చురకలంటింటించే ఓ షార్ట్‌బిట్, కేస్ క్లోస్డ్ థ్రిల్లర్‌తో కూడిన సస్పెన్స్ సీక్వెన్స్ షార్ట్‌ఫిల్మ్, ఏడు, ఎనిమిది భాగాలుగా కొనసాగే హెచ్-2 వెబ్ సిరీస్.. ఇలా యూట్యూబ్‌లో 'వరంగల్ డైరీస్' పేరుతో ఎన్నో వీడియోలు ఉన్నాయి. అచ్చంగా మన వరంగల్ యువకులవి. ప్రస్తుతం బిగ్‌బాస్-8 రియాలిటీ షోలో సత్తా చాటుతున్న నబీల్ అఫ్రిది, ఆయన సోదరుడు మహ్మద్ షర్జీల అలీల సారథ్యంలో వచ్చిన యూట్యూబ్ చానల్‌లో వచ్చే పలు వీడియోలు వీక్షకులను ఆలోపింపజేస్తున్నాయి.

వెబ్ సిరీస్‌లు, షార్ట్ ఫిల్మ్స్

అఫ్రిది, అలీ తీసినవాటిల్లో షార్ట్ ఫిల్మ్స్, వెబ్‌సిరీస్, మ్యూజిక్ సాంగ్స్, పలు ఇతర వీడియోలు కూడా ఉన్నాయి. 'కదిలే కడలే నీవే..' మ్యూజిక్ వీడియోను నాలుగు మిలియన్ల మంది వీక్షించారు. పూర్తిగా హాస్యంతో కూడిన గ్యాంగ్ ఆఫ్ లల్లూభాయ్, దామాద్ ఫ్రం దుబాయ్, మామా ఫ్రం మాడిపల్లి, వైవా, ఎగ్జామ్ తయారీ, హెచ్2 లాంటి వెబ్ సిరీస్, కేస్ క్లోస్డ్ లాంటి సస్పెన్స్ థ్రిల్లర్ షార్ట్ ఫిల్మ్ వంటివాటిని లక్షలమంది తిలకించారు. యూట్యూబ్‌లో హల్‌చల్ చేస్తున్న వీరి వీడియోల స్క్రిప్ట్, డైరెక్టర్, ప్రొడక్షన్ అంతా ఈ ఇద్దరే. నబీల్ అఫ్రిది లీడ్ క్యారెక్టర్. చాలా వీడియోల్లో ఆయనే నటిస్తున్నారు. ఈ ఇద్దరి తో పాటు ఆఫ్ స్క్రీన్, ఆన్‌స్క్రీన్‌పై మరో 15మంది స్థానిక యువత వీడియోస్ రూపొందించడంలో పాలుపంచుకుంటున్నారు. ప్రతీ ఆదివారం ఒక వీడియోను అప్‌లోడ్ చేస్తారు. ఒక వీడియో చేయడానికి మూడు రోజులు పడుతుందంటున్నాడు షర్జీజ్ అలీ. ఇప్పటి వరకు 450కిపైగా వీడియోలను తీశామని, వీడియో మేకింగ్‌కు తాము లోకల్ గల్లీలు, ప్రధాన కూడళ్లు, పార్కులనే లోకేషన్స్‌గా చేసుకుంటున్నామని ఆయన వివరించారు.

అందరూ గల్లీ పోరగాండ్లే..

వరంగల్ డైరీస్ యూట్యూబ్ చానల్‌లో వారంతా గల్లీ పోరగాండ్లే.. ఓ పదిహేను మందితో కూడిన ఈ యువ బృందానికి నబీల్ అఫ్రిది, ఆయన అన్న మహ్మద్ షర్జీల్ అలీ నాయకత్వం వహిస్తున్నారు. డిగ్రీ పూర్తి చేసిన అఫ్రిది, బీటెక్ చదివిన అలీకి ఎనిమిదేళ్ల కిందట యూట్యూబ్‌లోని వివిధ రకాల వీడియోలు చూస్తున్నప్పుడు వచ్చిన ఐడియాకు ప్రతిరూపమే వరంగల్ డైరీస్. డైరెక్టర్, యాక్టర్, కంటెంట్ రైటర్ అన్నీ వాళ్లే అయి ఓ వీడియో తీసి యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేశారు. మొదట్లో అంత రెస్పాన్స్ రాలేదు. అయినా నిరాశపడక ఒకదాని తర్వాత ఒకటిగా వీడియోలు రూపొందించారు. ఈ క్రమంలో సమకాలీన సమస్యలే ఇతివృత్తంగా చేసిన వీడియోలకు క్రమంగా ఆదరణ పెరిగింది. సామాజిక రుగ్మతలకు కామెడీ చురలకను అంటిస్తూ వివిధ అంశాలపై ఆఫ్రిదీ, అలీలు హిందీ, తెలుగులో వీడియోలను చేశారు. వరంగల్ వీడియోస్‌కు ప్రస్తుతం దేశవ్యాప్తంగా 17లక్షల మంది సబ్‌స్క్రైబర్లు, 31కోట్ల మందికి పైగా వీక్షకులున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లోనూ వీరి రీల్స్‌కు 8లక్షల ఫాలోవర్స్ ఉన్నారు. వీడియోల్లో ఎక్కువ భాగంగా హిందీలో తీయడం వల్ల ఉత్తర భారత దేశ ప్రజలు కూడా ఆకర్షితులవుతున్నారు.

దాంతో ఫాలోవర్స్ కూడా అక్కడి వారే ఎక్కువగా ఉంటున్నారు. 90శాతం వీడియోలు హిందీలోనే తీయగా పది శాతం తెలుగులో తీస్తున్నారు. ఇంట్లోనే స్టూడియోను ఏర్పాటు చేసుకున్నారు.



నబీల్ ఆఫ్రిదీ



షర్జీల్ అలీ

మొదట్లో వద్దన్నా..

నబీల్, అలీల స్వస్థలం హనుమకొండ ఎన్‌జీవోస్ కాలనీ రోడ్డులోని రాఘవేంద్రనగర్ కాలనీ. తండ్రి షౌకత్ అలీ ఫారెస్ట్ డిపార్టుమెంట్‌లో పని చేస్తూ 2021లో కొవిడ్ సమయంలో కన్నుమూశారు. వీరి పెద్దన్న తన్‌జీల్ ప్రస్తుతం సౌదీలో ఆర్కిటెక్ట్‌గా పనిచేస్తున్నారు. మొదట్లో వీడియోలు తీస్తున్నప్పుడు కుటుంబసభ్యులు కొంత వ్యతిరేకించినా ఆ తర్వాత వీడియోలకు లభిస్తున్న ఆదరణ చూసి వారు కూడా ప్రోత్సహించడం మొదలు పెట్టారు. వరంగల్ డైరీస్ వీడియోలకు సబ్‌స్క్రైబర్స్ అనూహ్యంగా పెరగడంతో మంచి పేరు వచ్చింది. ప్రజల్లో వీరంటే అభిమానం కూడా పెరిగింది. ఇప్పుడు వీరు ఎక్కడికి వెళ్లినా ఎంతో ఆదరణ చూపుతున్నారు. 'మా లోకల్ పొళ్లగాళ్లు వీడియోలు భలే తీస్తున్నరు' అంటూ పొగు డుతున్నారు. అయితే నబీల్ ఆఫ్రిది పోషించిన పిచ్చి యా (తింగరి మనిషి), లల్లూభాయ్ మంచి క్రేజ్ ఉంది. 30ఏళ్ల కిందట ప్రజల జీవన విధానం ఎలా ఉండేదో చెప్పే ఓల్డ్‌డేస్ వీడియోస్ ఆదరణ పొందింది. వేసవి కాలంలో ఉక్కపోతతో ప్రజలు పడే పాట్లు, ఏ మాత్రం సిద్ధం కాకుండా వైవాకు వచ్చే విద్యార్థుల చిత్రవిచిత్రాలు, పరీక్షలకు హాజరయ్యే స్టూడెంట్లు పడే పాట్లను వాస్తవికతకు దగ్గరగా హాస్యరసాత్మకంగా చూపారు.

వరంగల్ డైరీస్ నుంచి రియాలిటీ షోలోకి..

నబీల్ ఆఫ్రిది వరంగల్ డైరీస్ యూట్యూబ్ చానల్ ద్వారా ప్రజలకు పరిచయమై అనతి కాలంలోనే ప్రజాదరణ పొందారు. ఈ క్రమంలో ఆయన గతంలో మూడునాలుగు సార్లు బిగ్‌బాస్‌కు వెళ్లేందుకు ప్రయత్నించినా వీలుకాలేదు. ఈ క్రమంలో బిగ్‌బాస్ నిర్వాహకులు వరంగల్ డైరీస్ వీడియోలను చూసి నచ్చి ఆడిషన్‌కు పిలిచి బిగ్‌బాస్-8లోకి అవకాశం ఇచ్చారు. ప్రస్తుతం నబీల్ వరంగల్ కుర్రాడిగా తోటి కంటెస్టెంట్లతో ఢీ అంటే ఢీ అంటూ ఫైనల్‌లో ప్రవేశించేందుకు తీవ్రంగా పోటీ పడుతున్నాడు. అయితే తన సోదరుడు నబీల్‌కు అనుకూల ఓటింగ్ బాగానే ఉంటోందని, ప్రజలు మరింత ఆదరిస్తే విజేతగా నిలిచినా ఆశ్చర్యపోనవరం లేదని షర్జీల్ అలీ అంటున్నారు.



యూ ట్యూబ్‌లో హల్‌చల్ చేస్తున్న వరంగల్ డైరీస్ వీడియోల్లో కొన్ని

జిల్లా వ్యాప్తంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదిన కేక్‌ను కట్ చేస్తున్న కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య

మహబూబాబాద్ టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య మాట్లాడారు. ఆరెందుల వెంకటేశ్వర్లు, నారోజు సత్యమ నోరమ, పింద్రాల రాందాసు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్‌నాయక్, స్వర్ణలత, చిరంజీవి, శ్రీనివాస్, దేవ్‌సింగ్, శంతన్‌రామరాజు, సిరిపురం వీరన్న, సతీష్, నాజర్, ప్రభాకర్, బండి వెంకన్న పాల్గొన్నారు.

● జిల్లా కేంద్రంలోని ఎంపీ బలరాంనాయక్ క్యాంపు కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జూలకంటి సీతారాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్. రియాజ్ అన్సారీ, మజ్జు, మాలోతు అరుణ్‌నాయక్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ మండలాల్లో...

చిన్నగూడూరు మండల కేంద్రంలోని దాశరథి సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, సుధగాని నాగేష్‌గౌడ్, పట్ల కిరణ్, బిక్కునాయక్, జీవన్, ఆదామ్ పాల్గొన్నారు.

● నర్సింహపేట మండలకేంద్రంలో సోనియాగాంధీ ఫ్లెక్సీ వద్ద జన్మదిన కేక్‌ను కాంగ్రెస్ నాయకులు కట్‌చేసి పంపిణీ చేశారు. మం డల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి, దాసరోజు రాజశేఖర్, శ్రీను, ఎర్నాగి రమేష్, ఎస్టీసెల్ అధ్యక్షులు ద్రసునాయక్ పాల్గొన్నారు.

● గార్ల నెహ్రూసెంటర్‌లో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో వేర్వేరుగా సోనియాగాంధీ జన్మదిన కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం పాఠశాలల్లో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధనియాకుల రామారావు, తాళ్లపల్లి కృష్ణగౌడ్, మాజీ జడ్పీటీసీ జాటోతు ఝాన్సీ, మాజీ ఎంపీపీ మాలోతు వెంకట్‌లాల్‌నాయక్, మన్నెపెల్లి వెంకయ్య, బాపనపల్లి సుందర్, మండ రాముగౌడ్ పాల్గొన్నారు.

● బయ్యారంలో కాంగ్రెస్ నాయకులులు సోనియాగాంధీ ఫ్లెక్సీ వద్ద జన్మదిన కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.

● కురవి గుడిసెంటర్‌లో సోనియాగాంధీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేసి జన్మదిన కేక్‌ను కట్ చేశారు. టౌన్ అధ్యక్షులు ఎన్.రాజేందర్‌కుమార్, అవిరె మోహన్‌రావు, బాలగాని శ్రీనివాస్, దడిగెల శరత్, బానోత్ తుకారంనాయక్, మిర్యాల లక్ష్మయ్య, కామిండ్ల వీరన్న, బత్తిని సత్తయ్యచిన్న గణేష్, బెడద విశ్వనాథం, రాజోలులో జరిగిన వేడుకల్లో బండి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

● గంగారం మండల కేంద్రంలో సోనియాగాంధీ జన్మదిన కేక్‌ను కాంగ్రెస్ నాయకులు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన, మాజీ జడ్పీటీసీ ఈసం రమ, ముడిగ వీరభద్ర పాల్గొన్నారు.

● కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ పుష్పలతశ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి పాల్గొన్నారు.

● నెల్లికుదురులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదినకేక్‌ను కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్, ఎదళ్ల యాదవరెడ్డి, హెచ్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● ఇనుగుర్తిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. చిన్నాల కట్టయ్య, గంజి రాజేందర్‌రెడ్డి, బైరు అశోక్, మహేందర్ పాల్గొన్నారు.

● దంతాలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన కేక్‌ను కట్ చేశారు.మండల పార్టీ అధ్యక్షులు భట్టునాయక్, నాయకులు బాలాజీ, గురుపాల్‌రెడ్డి, కొమ్మినేని రవీందర్ పాల్గొన్నారు.

● తొర్రూరు : ఏఐసీసీ అగ్రనేత కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం, గాంధీ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ కేక్ కట్‌చేసి వేడుకలు ప్రారంభించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు సోమరాజశేఖర్, చెవిటి సదాకర్ పాల్గొన్నారు.



ఇనుగుర్తిలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు యువకుల అరెస్టు

కురవి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) :గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు యువకులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కురవి ఎస్సై గంద్రాతి సతీష్ తెలిపారు. కురవి పీహెచ్‌సీ వద్ద వాహనతనిఖీలు చేస్తుండగా ఒక ద్విచక్రవాహనంపై ముగ్గురు యువకులు అనుమానస్పదంగా కన్పించడంతో వారి బ్యాగును తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి లభించినట్లు చెప్పారు. వారిని విచారించగా గంజాయిని సీలేరు నుంచి కొనుగో లు చేసి చిన్న..చిన్న ప్యాకెట్లుగా మార్చి యువతకు అధిక రేట్లకు విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో మహబూబాబాద్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులు సాయి, బండి శ్రావణ్, ఎస్.శ్యాంలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.15 వేల విలువ చేసే 500 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని మూడు సెల్‌ఫోన్, రవాణాకు ఉపయోగించిన ద్విచక్రవాహనాన్ని సీజ్ చేసినట్లు చెప్పారు.

నిత్యజీవితంలో గణితశాస్త్రం కీలకపాత్ర

డోర్నకల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : నిత్యజీవితంలో గణితశాస్త్రం కీలకపాత్ర ఉంటుందని వరంగల్ ఎల్‌బి.కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ మదన్‌మోహన్ అన్నారు. తమ తల్లిదండ్రులు నర్సయ్య-జానకిల జ్ఞాపకార్థం సోమవారం మండ లంలోని ముల్కలపల్లి జడ్పీహైస్కూల్లో 10 మంది విద్యార్థులకు గణిత శాస్త్రంకు సంబంధించిన మెటీరియల్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణితశాస్త్రం పట్ల విద్యార్థులు మక్కువ పెంచుకోవాలన్నారు. హెచ్ఎం రుక్మాంగదరావు, ఉపాధ్యాయులు అక్బర్‌ఖాన్, అమీన్, స్వామి, సునీత పాల్గొన్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు మాదాల

మహబూబాబాద్ రూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఆదర్శ కమ్యూనిస్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దివంగత ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాదాల నారాయణస్వామి అని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం నారా యణ స్వామి 11వ వర్థంతిని సందర్భంగా ఆయన చిత్రపటా నికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ముంజం పల్లి వీరన్న, బిల్లకంటి సూర్యం, పైండ్ల యాకయ్య, మంగ్యా, రవి పాల్గొన్నారు.

డీడీపై చర్యలు తీసుకోవాలి

నెహ్రూసెంటర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : గిరిజన సంక్షేమ శాఖలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్న మహబూబాబాద్ జిల్లా గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ (డీడీ) సైదా మాలోత్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్, జిల్లా అధ్యక్షులు బోడ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏటూరునాగారం ఐటీడీఏలో సోమవారం పీవో చిత్ర మిశ్రాను కలిసి వినతిపత్రం అందజేశారు. లేని యెడల ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

తొర్రూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని లయన్స్ క్లబ్ చార్టర్డ్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తొర్రూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చిదిరాల నవీన్ కుమార్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేశారు. పట్టణంలో 100 మంది పేద మహిళలకు చీరలు, దుప్పట్ల పంపిణీ, గోశాలలో 500 గడ్డిమోపుల దాణా వితరణ, హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి ఆలయంలో 300 స్వాములకు అన్న ప్రసాద వితరణ, జీకే తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వర రావు, ప్రతాపని వెంకటేశ్వర్లు, దామెర సరేష్, తమ్మి రమేష్, వేణుగోపాల్, క్లబ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

ఎల్‌ఎస్‌వో జిల్లా కన్వీనర్‌గా చందులాల్

నెహ్రూసెంటర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : లంబాడ స్టూడెంట్ ఆర్గనైజేషన్ (ఎల్‌ఎస్‌వో) మానుకోట జిల్లా కన్వీనర్‌గా బోడ చందులాల్‌నాయక్, కో కన్వీనర్‌గా గుగులోతు నరేష్‌లను నియమించినట్లు ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ లక్ష్మణ్‌నాయక్ పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం ఇరువురికి నియామకపత్రం అందజేశారు. తమ నియామకానికి కృషి చేసిన ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు అంగోతు చందులాల్‌నాయక్, వెంకట్‌నాయక్, జిల్లా, రాష్ట్ర నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

'కేసముద్రం మునిసిపాలిటీ'పై గ్రామసభలు

కేసముద్రం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం మునిసిపాలిటీ ఏర్పాటుపై ప్రతిపాదిత గ్రామాల్లో సోమవారం గ్రామసభలు నిర్వహించారు. కేసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజి, అమినాపురం, ధన్నసరి, ఎస్టీకాలనీ(సబ్‌స్టేషన్)తండాల్లో ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో గ్రామసభలు జరిపారు. కేసముద్రం విలేజిలో డీఎల్‌పీవో డి.కనకదుర్గ, ఎంపీడీవో కాంత్రి, ఎంపీవో హరిప్రసాద్ హాజరయ్యారు. మునిసిపాలిటీ ఏర్పాటుపై కేసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజి గ్రామసభల్లో సజావుగా చేతులెత్తి తీర్మానానికి గ్రామస్తులు ఏకపక్షంగా ఆమోదం తెలిపారు. అమినాపురం, ఎస్టీకాలనీతండ, ధన్నసరిలో కొంతమంది ఉపాధి హామీ పనులు బంద్ అవుతాయని, మునిసిపాలిటీలో తమ గ్రామం విలీనం చేయవద్దని వ్యతిరేకించారు. అయినప్పటికీ గ్రామసభకు హాజరైన వారిలో అధికమంది విలీనానికి చేతులెత్తి తమ ఆమోదం తెలుపడంతో తీర్మానం చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ మేరకు తీర్మానం ప్రతులను తదుపరి చర్యల నిమిత్తం జిల్లా అధికారులకు పంపించనున్నట్లు ఎంపీడీవో వివరించారు.

మంత్రి రాజనర్సింహను కలిసిన ఎమ్మెల్యే యశస్విని



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సోమవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజక వర్గంలోని తొర్రూరు, పాలకుర్తి ఆస్ప త్రుల అభివృద్ధి, పాలకుర్తి 50 పడకల ఆస్పత్రిగా, తొర్రూరు వంద పడకల ఆస్పత్రిగా జీవోలు గతంలో జారీ అయ్యాయని, పనులు ప్రారంభించేందుకు అనుమతులు ఇవ్వాలని కోరగా మంత్రి స్పందించి అనుమతి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ త్వరలోనే పాలకుర్తి, తొర్రూరులో ఆస్పత్రి పనులను ప్రారంభించేందుకు టెండర్లు పిలుస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేందుకు కృషి చేస్తానని తెలిపారు.

పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఎన్నిక

బయ్యారం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : బయ్యారం మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో విజయలక్ష్మీ అధ్యక్షతన జరిగిన ఎన్నికలో పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడిగా ధారావత్ రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా బానోత్ నరేష్, కోశాధికారిగా వట్టం సురేందర్, ఉపాధ్యక్షురాలుగా లావుడ్య పావని, ఉపాధ్యక్షులుగా సూర్నపాక వేణు, గౌరవ అధ్యక్షుడిగా బానోత్ శ్రీధర్, సలహాదారులుగా నౌరాక్ ఆలీ, జోలి రమేష్, రఫీతో పాటు మరి కొంత మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

సీతక్కకు బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలి

కొత్తగూడ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడ మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తున్న ఆదివాసీ మహిళా మంత్రి సీతక్కపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీలు పుష్పలత, మధుసూదన్‌రెడ్డి, రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిళి, వెంకన్న, రంజిత్, ప్రశాంత్‌రెడ్డి, గుమ్మడి సమ్మయ్య, బిట్ల శ్రీనివాస్, కట్రోజు బిక్షపతి, వేణు, గుంటుక శ్రీను, తాడబోయిన జంపయ్య, తిరిగిరి సురేష్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టాలి

గార్ల డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలపై సర్వే చేపట్టి ప్రజలను పోరాటాలకు సిద్ధం చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు కందునూరి శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇంటింటి సర్వే చేపట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసామని గొప్పలు చేప్పు కోవడం విడ్డురంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి, చింత ఎల్లయ్య, వి.వెంకటేశ్వర్లు, అంబటి వీరస్వామి, మల్లెల నాగమణి, భాగం లోకేశ్వరరావు, ఉపేందర్, కుంట ఉపేందర్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

సోమారపు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

మహబూబాబాద్ టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మహబూబాబాద్ పట్టణంలోని వివేకానంద సెంటర్‌లో సోమవారం తెల్లవారు జామున శ్రీ సోమారపువీరస్వామి వెల్ఫేర్‌సొసైటీ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్మికుల సమక్షంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేల్ఫేర్ సోసైటి వ్యవస్థాపకులు సోమారపు వీరస్వామి మాట్లాడారు. మునిసిపల్ కమిషనర్ నోముల రవీందర్, పుచ్చకాయల కృష్ణ, పార్నంది కృష్ణ, మధు, ఖాసీం, పుచ్చ బాలకృష్ణ పాల్గొన్నారు.

బీజేపీ దాడులకు వ్యతిరేకంగా పోరాడాలి



మాట్లాడుతున్న సత్యనారాయణ

గార్ల డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న బ్రాహ్మణీయ ఫాసిస్టు దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ అన్నారు.సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించక పోగా హక్కుల కోసం పోరాటం చేస్తున్న రైతులపై దమనకాండ చేయడం సరైంది కాదన్నారు. డిసెంబరు 20,21 తేదీల్లో మండల కేంద్రంలో జరిగే పార్టీ రాష్ట్ర రాజకీయ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలన్నారు పాక వెంకన్న, గుగులోత్ వెంకన్న, జీవీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం



సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

మహబూబాబాద్ టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని సీపీఎం టౌన్-2 కార్యదర్శి అల్లి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. మహబూబా బాద్ పట్టణంలోని కొత్తబజా రులో సోమవారం ప్రజా సమస్యలపై అధ్య యనం ఇంటింటికి సీపీఎం కార్యక్ర మంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భ ంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ...పట్టణంలోని పలువా ర్డుల్లో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మందుల మహేందర్, నక్క సైదులు, లాలయ్య, భూక్య రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో హోమియో వైద్యుడి మృతి



గూడూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ హోమియో రిటైర్డ్ జిల్లా అధికారి డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ (62) గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. ఆయన స్వగ్రామం గూడూరు మండలం అయోధ్యపురం గ్రామం. లక్ష్మీనారాయణ మృతదేహం సందర్శనార్థం ఆయోధ్యపురం గ్రామానికి కుటుంబసభ్యులు తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న రాజకీయ పార్టీల నాయకులు, డాక్టర్లు, బంధువులు, ఇతర ప్రముఖులు తరలివచ్చి లక్ష్మీనారాయణ మృతదేహం వద్ద నివాళ్లర్పించారు. లక్ష్మీనారాయణ తొలుత కొత్తగూడ మండలం కోమట్లగూడెం పీహెచ్‌సీ, గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో హోమియోపతి వైద్యాధికారిగా పనిచేశారు. ఖమ్మం జిల్లా హోమియోపతి జిల్లా అధికారిగా బాధ్యతలు చేపట్టి అక్కడ్నుంచి వరంగల్ ఎంజీఎంకు బదిలీ అయ్యారు. అక్కడ ఉమ్మడి వరంగల్ జిల్లా హోమియోపతి జిల్లా వైద్యాధికారిగా సేవలందించి సంవత్సరం కిందట పదవీవిరమణ పొందారు. మృతుడు లక్ష్మీనారాయణకు భార్య చంద్రకళ, కుమారులు - కోడళ్లు, డాక్టర్ త్రినాథ్-డాక్టర్ మౌన, డాక్టర్ భరద్వాజ్-డాక్టర్ కీర్తిలు ఉన్నారు.

విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలి



బయ్యారంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

బయ్యారం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీలను తక్షణమే అమలు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బయ్యారంలో సోమవారం ఆ పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పునర్విభజన చట్టంలోని క్లాస్ 13 ప్రకారం బయ్యారంలో ప్రభుత్వరంగ సంస్థ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రం ఏర్పడి 10 ఏళ్లు దాటినా పరిశ్రమను స్థాపించడంలో పాలకులు సర్వేలతో కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. వనరులు పుష్కలంగా ఉన్న బయ్యారంలో ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే స్థానికంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాలు లభిస్తాయన్నారు. కాకతీయుల నాటి బయ్యారం పెద్ద చెరువుకు అనుసంధానం చేసి రిజర్వాయర్‌గా మార్చాలన్నారు. సమావేశంలో నాయకులు రాజన్న, మధు, నాగేశ్వరరావు, ఆనందరావు, విజయ, వెంకన్న పాల్గొన్నారు.

కార్యదర్శులకు ఉద్యోగ రక్షణ కల్పించాలి



ఎంపీడీవోకు వినతి పత్రంను అందిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

దంతాలపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లో నిరంతరం విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎంపీడీవో వివేక్‌రాంకు వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శుల సంఘం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు వి.మల్లికార్జున్‌స్వామి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులపై గ్రామాల్లో తీవ్రస్థాయిలో పని ఒత్తడి ఉన్న ప్రభుత్వం చేపట్టే అన్నిసర్వేలో తమ పాత్ర కీలకమైనప్పటికీ తమకు పూర్తిస్థాయిలో న్యాయం జరగడంలేదన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సిరబోయిన శ్రీనువాస్, ఏశబోయిన వెంకన్న, మధు, విజయ్‌కుమార్, అజయ్, పి. హరి, పి.శ్రీకాంత్ పాల్గొన్నారు.

జన వికాస ఆధ్వర్యంలో అనాథల జన్మదిన వేడుకలు

మరిపెడ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : జనవికాస సంస్థ ఆధ్వర్యంలో అనాథ బాలల పుట్టిన రోజు వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని బాలవికాస ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మహిళ అభివృద్ధి పథకం ప్రోగ్రాం మేనేజర్ లతప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో వంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, అఫ్జల్, బోడ రవి, రాయల రవి, ఉప్పల కృష్ణమూర్తి, సీతమహాలక్ష్మి, జి.జ్యోతి, అమూల్య, ఎం.భాగ్యరాజ్, వై.రమ, కె.సుకన్య, ఎం.శోభారాణి, జి.సరూప, సీహెచ్.యాకలక్ష్మి, మరిపెడ కో-ఆర్డినేటర్ జి.ఉపేంద్ర, జె.ఉపేంద్ర, డి.ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కోతులతో భయం... భయం..

(5వ పేజీ తరువాయి)

అడవుల్లో పండ్లు ఫలాలను ఆహారంగా చేసుకుని అక్కడే ఉండే కోతులు క్రమక్రమంగా అడవులు తగ్గి.. పండ్ల చెట్లు కూడ లేక పోవడంతో ఆహారం కోసం ఊర్లకు దారి పట్టాయి. ప్రతి ఏడాది ఒక్కో కోతి మూడు కోతులకు జన్మనివ్వడంతో వాటి సంతానోత్పత్తి మెండుగా పెరిగిపోతోంది. దీంతో ఎక్కడా చూసినా వానర సైన్యం కన్పిస్తోంది. వాటన్నింటికి ఆహారం దొరక్క పోవడంతో దారి వెంట చేతుల్లో సంచి పట్టుకుని నడిస్తే చాలు వారి వెంట పడి బెదిరిస్తూ వారిని గాయపర్చి ఆ సంచిని తాక్కుని వెళ్తున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇళ్లలో ఆహారానికి సంబంధించిన సామానులు ఎత్తుకెళ్తున్నాయి. గ్రామాల్లో జనవాసాల నడుమ ఉంటూ భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఇక రైల్వే స్టేషన్‌లలో సైతం కోతులు బీభత్సంగా ఉండడంతో ప్రయాణికులు బెంబేలెత్తి పోతున్నారు. రైతులు ఆరుకాలం కష్టపడి సాగు చేస్తున్న పంటలు అన్నదాతలకు దక్కడం లేదు. సాగు చేసిన పంటల్లో కోతులు వచ్చి పంటలను ధ్వంసం చేస్తున్నాయి. దీంతో గ్రామాల్లో పలువురు రైతులు వ్యవసాయాన్ని వదిలేసిన ఘటనలు లేక పోలేదు. గతంలో జిల్లాలో గిరిజన రైతులు కూరగాయల పంటలను సాగు చేసే వారు. కోతులు పల్లెల్లోకి చొరబడి పంటలను ధ్వంసం చేస్తుండడంతో కూరగాయల పంటలు సైతం దక్కడం లేదు. జిల్లాలోని కేసముద్రం మండలం కల్వలలో ఓ రైతు ఏకంగా కొండెంగ కొనుగోలు చేసి పంటకు రక్షణగా ఉంచుతున్నారు. పల్లెలు.. పట్టణాల్లో నానభీత్సం సృష్టిస్తున్న కోతులను నివారించాలని ఇటు ప్రజలు..అటు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

లోక్ ఆదాలత్‌ను వినియోగించుకోవాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కోర్టు ఆవరణలో ఈ నెల 14న జరిగే జాతీయ లోక్ ఆదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సురేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కక్షిదారులు రాజీ పడే కేసులను జిల్లా కోర్టులో ఆయా కేసుల న్యాయవాదులను సంప్రదించి నేటి నుంచి రాజీపడే కేసులను ఇరువర్గాల కక్షిదారులు పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ఈ జాతీయ లోక్ ఆదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అన్నదాతలపై ఉక్కుపాదం సరికాదు

మహబూబాబాద్ రూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : దేశ రాజధాని న్యూఢిల్లీలో రైతుల ఆంక్షలు విధించి ఉక్కుపాదం మోపడం సరికాదని అఖిలభారత ప్రగతిశీల రైతుసంఘం (ఏఐపీకేఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల రైతాంగం గిట్టుబాటు ధర చట్టం కావాలని న్యూఢిల్లీలో శాంతి యుత ంగా పాదయాత్ర చేస్తున్నారని చెప్పారు. అప్రజాస్వామిక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని రైతాంగానికి పిలుపునిచ్చారు.

గొల్ల కురుమలకిచ్చిన హామీని నెరవేర్చాలి

మహబూబాబాద్ టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో కాంగ్రెస్ గొల్ల కురుమలకు ఇచ్చిన హామిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మహబూబాబాద్‌లో జిల్లా అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారికి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ నెల 12 హైదరాబాద్‌లో ఇందరా పార్కు వద్ద జరిపే ధర్నాకు పెద్దసంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. కట్టమల్లు, మల్లేష్ పాల్గొన్నారు.

రేపు బేస్‌బాల్ సీనియర్ జట్టు ఎంపికలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 11న జిల్లా స్థాయి బేస్‌బాల్ సీనియర్ పురుషుల జట్టు ఎంపికలు ఉంటాయని జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పుప్పాల సంజీవ రావు, కల్లూరి ప్రభాకర్‌రావు సోమవారం తెలిపారు. క్రీడలకు హాజ రయ్యే క్రీడాకారులు ఆధార్‌కా ర్డుతో ఉదయం 9 గంటలకు గ్రౌం డ్‌లో హాజరుకావాలని సూ చించారు. జిల్లా స్థాయి క్రీడల్లో ఎంపి కైన క్రీడాకారులకు ఈ నెల 13, 14, 15 తేదీల్లో జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి పోటీలు ఉంటాయన్నారు.

పదిలో ఉత్తీర్ణత వందశాతం పెంచాలి

నెల్లికుదురు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : పదిలో ఉతీర్ణత శాతం పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను సోమ వారం ఆయన పరిశీలించారు.రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు అధ్యాయాలను రోజు స్లిప్‌టెస్ట్‌లు నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థికి స్టడీ మెటీరియల్ అందజేయాలన్నారు.ప్రధానోపాధ్యాయుడు రవి, ఏఏపీసీ చైర్మన్ మమత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దంతాలపల్లిలో గడ్డివామి దగ్ధం

దంతాలపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి చెందిన చెలగొల్ల లింగన్న గడ్డి వాము సోమవారం దగ్ధం అయింది. ఎస్సై రాజు ఆధ్వర్యంలో ఫైర్ ఇంజన్ సాయంతో ప్రమా దవశాత్తు కాలు తున్న గడ్డివామును ఆర్పారు. 600 మోపుల గడ్డి కట్టలు పూర్తిగా దగ్ధమయ్యాయని ఎస్సై పేర్కొన్నారు. ప్రభుత్వం తరుపున న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోవాలని లింగన్న అన్నారు.

హామీలను వెంటనే అమలుపర్చాలి

తొర్రూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పర్చాలని సీపీఎం మండల కార్యదర్శి ఎమ్డీ.యాకూబ్ అన్నారు. సోమవారం తొర్రూరులోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సోమిరెడ్డి, సాంబయ్య, సాయిమల్లు, యాకయ్య, శ్రీను పాల్గొన్నారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ

చిన్నగూడూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన మండలస్థాయి బయోసైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన జడ్పీహెచ్‌ఎస్ చిన్నగూడూరు పాఠశాల విద్యార్థి లక్ష్మణ్, ఎస్‌డీ హనీఫ్ లను జిల్లాస్థాయి పోటీలకు పంపుతున్నట్లు ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్ తెలిపారు. ఉపాధ్యాయులు సతీష్‌రెడ్డి, విమలాదేవి, పృథ్వీరాజ్, రమాదేవి, సుజాత, వెంకన్న పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 14 గొర్రెల మృతి

కురవి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కురవి మండలం మోద్గుల గూడెంలో కుక్కల దాడిలో 14 గొర్రెలు మృత్యువాతపడ్డాయి. బాధితులు రాసాల పెద్ద లింగయ్య, రాసాల లింగయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం గొర్రెలను మేత తీసుకువెళ్లి ఇంటికి వచ్చిన తర్వాత షెడ్డులోకి తోలామని పేర్కొన్నారు. రాత్రి 11 గంటల సమయంలో గొర్రెల షెడ్డులోకి రెండు కుక్కలు చొరబడి 14 గొర్రెలపై దాడిచేసి చంపినట్లు వెల్లడించారు. కుక్కల దాడిలో రూ.1.50 లక్షల వరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

రైతులకు 'బోనస్'ను జమ చేయాలి

కేసముద్రం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన ధాన్యం డబ్బులతోపాటే బోనస్ అమౌంట్ కూడా ఒకేసారి జమ చేయాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా మండలంలోని ఉప్పరపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ధరావత్ రమేష్, కె.శ్రీనివాస్, ఎన్.యాకయ్య, జి.వీరయ్య పాల్గొన్నారు.

జీవామృతంపై రైతుల అవగాహన

గూడూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) :గూడూరు మండలం భూపతిపేట రైతు వేదికలో కారిడాస్, ఉజ్వల ప్రాజెక్టులో భాగంగా లోడీ సాంఘీక సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సేంద్రియ వ్యవసాయం, జీవామృతం కషాయాల వాడకంపై ఏఈవో అలేఖ్య రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ నిపుణులు షేక్.హుస్సేన్, లోడీ సాంఘీక సంస్థ ప్రాజెక్టు ఇప్లిమెంటర్ కుసుమ సురేష్, ఎడ్యుకేటర్లు పిచ్చిరెడ్డి, యశోద పాల్గొన్నారు.

సాధువులను అడ్డుకున్న కాలనీవాసులు

మహబూబాబాద్ రూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లాకేంద్రంలోని కంకరబోడ్ కాలనీలో అటుగా వచ్చిన సాదువుల వాహనాన్ని కాలనీవాసులు సోమవారం అడ్డుకున్నారు. స్థానికులు తెలిపిన వివరా ల ప్రకారం.. మధ్యప్రదేశ్‌కు చెందిన నలుగురు సాదువులు ఆయా పుణ్యక్షేత్రాల్లో దైవదర్శనం చేసుకుంటూ జిల్లాకు చేరుకున్నారు. మధ్యాహ్నం కంకరబోడ్ సమీపంలో ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి గుడికి దర్శనం కోసం వెళ్లారు. ఇది గమనించిన కాలనీవాసులు వారిని అడ్డుకుని డయల్ 100కు సమాచారం అందించారు. వెంటనే టౌన్ సీఐ దేవేందర్ అక్కడకు చేరుకుని సాదువలతో మాట్లాడారు. వారు మధ్యప్రదేశ్‌కు చెందిన సాదువులుగా గుర్తించి వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి దర్శనం అనంతరం అక్కడ్నుంచి పంపించారు.

మోడల్ ఇళ్ల నిర్మాణానికి స్థలం పరిశీలన

కొత్తగూడ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) :కొత్తగూడ మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి హౌజింగ్ ఏఈలు స్థలంను సోమవారం పరిశీలించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ముందు ఉన్న స్థలంను పరిశీలించారు. గాంధీనగర్‌లోని డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించారు. హౌజింగ్ ఏఈలు జగదీష్, షేక్ లాల్‌సాబ్ పాల్గొన్నారు.